RNI. TGTEL/25/A1665

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

బూర నగేష్ గౌడ్
ఎడిటర్

మండలాలవారీగా
విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత
ఐడి కార్డు, ట్యాగ్, లోగో, వెహికల్ స్టిక్కర్స్ ఇవ్వబడును
ఆసక్తి, అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు
94419 74025
మూసివేయలేని కన్ను - నిత్యం నిఘా

www.nityamnigha.com
RNI. TGTEL/25/A1665

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

NITYAM NIGHA TELUGU DAILY
మూసివేయలేని కన్ను - నిత్యం నిఘా

Published From : Warangal
Circulated at : Telangana All Districts




వరంగల్ | సంపుటి 2 | సంచిక 87 | ఎడిటర్ - బూర నగేష్ గౌడ్ | సోమవారం | 28.09.2026 | పేజీలు : 8

మేడారం మినీ జాతర 2027 : తేదీలు ఖరారు!

- ఫిబ్రవరి 17 నుంచి 20 వరకు నాలుగు రోజుల పాటు సమ్మక్క-సారలమ్మ ఉత్సవాలు.
- ఫిబ్రవరి 17న సారలమ్మ, 18న సమ్మక్క గద్దెలపైకి రాక.
- ఫిబ్రవరి 19న భక్తుల మొక్కులు, 20న సంప్రదాయ ముగింపు వేడుకలు.
- భారీగా తరలిరానున్న భక్తుల కోసం పకడ్బందీ ఏర్పాట్లకు అధికారుల కసరత్తు.

2



కోహ్లీ, గిల్ సెంచరీల మోత.. తొలి వన్డేలో టీమిండియా గ్రాండ్ విక్టరీ

- తొలి వన్డేలో వెస్టిండీస్‌పై భారత్ ఘన విజయం
- అజేయ సెంచరీతో కదం తొక్కిన విరాట్ కోహ్లీ
- కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అద్భుత శతకం
- వన్డేల్లో 15,000 పరుగులు పూర్తి చేసిన రెండో బ్యాటర్‌గా కోహ్లీ
- వెస్టిండీస్ బ్యాటర్ జస్టిన్ గ్రీవ్స్ సెంచరీ వృథా

2



ULC భూముల క్రమబద్ధీకరణకు సర్కార్ గ్రీన్ సిగ్నల్..!

దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ULC దరఖాస్తుల పరిష్కారానికి మెమో నెం. 48062 జారీ

GO 455, 456, 747, 92 కింద అర్హత కలిగిన కేసులన్నింటికీ సత్వర మోక్షం.

22-A జాబితాలోని అనుమతి ఉన్న ప్లాట్లు, ఇళ్ల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం.

పెండింగ్ భూ సమస్యలను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరిస్తామన్న మంత్రి పొంగులేటి.

నిత్యం నిఘా, హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు భూముల చుట్టూ తిరుగుతున్నాయి. పెండింగ్ భూ సమస్యల పైన ప్రభుత్వం ఫోకస్ చేసింది. ఈ మధ్య కాలంలో 22ఏ భూముల వ్యవహారంలో రిలీఫ్ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా.. ఇప్పుడు ULC పెండింగ్ దరఖాస్తుల పైనా స్పష్టత ఇచ్చింది. దశాబ్దాల కాలంగా పెండింగ్ లో ఉన్న భూముల సమస్యల పరిష్కారం దిశగా కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం భూముల వివాదాల పై కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ULC పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి అర్హత ఉన్న కేసులను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించాలని ఆదేశించింది. ప్రజల భూ సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అర్బన్ ల్యాండ్ సీలింగ్ (ULC) దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. GO 455, 456, 747, 92 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి.. అర్హత ఉన్న కేసులను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. ఇందుకోసం Memo No.48062 జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. 2016లోనే దీనికి సంబంధించిన GO జారీ చేసినప్పటికీ గత ప్రభుత్వం దానిని అమలు చేయలేదని పేర్కొన్నారు...



2

సిరిసిల్ల వెళుతున్న రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ.. ప్రశ్నల వర్షం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటనకు ముందు కేటీఆర్ బహిరంగ లేఖ
- 8 వేల ఎకరాల భూమి ఆరోపణలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- నేతన్నల బకాయిలు చెల్లించి, నిలిచిన పథకాలు పునరుద్ధరించాలని ప్రశ్న
- రైతు బంధు, రుణమాఫీ హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని కోరిన కేటీఆర్
- కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు తేదీలను ప్రకటించాలని నిలదీత

నిత్యం నిఘా, హైదరాబాద్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దాదాపు మూడేళ్ల తర్వాత తొలిసారిగా సిరిసిల్ల నియోజకవర్గానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నల తో స్వాగతం పలికారు. కేవలం రాజకీయ విమర్శలు, వ్యక్తిగత దూషణలకు పరిమితం కాకుండా, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు, ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ సుదీర్ఘమైన బహిరంగ లేఖను విడుదల చేశారు.



2

అక్టోబరు 12 నుంచి శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు..



- అక్టోబరు 11 : అంకురార్పణం (రాత్రి 7 నుంచి 9 గంటల వరకు)
- అక్టోబరు 12 : బంగారు తిరుచ్చి ఉత్సవం (ఉదయం 9 గంటలకు), పెద్దశేష వాహనం (రాత్రి 7 గంటలకు)
- అక్టోబరు 13 : చిన్నశేష వాహనం (ఉదయం 8 గంటలకు), హంస వాహనం (రాత్రి 7 గంటలకు)
- అక్టోబరు 14 : సింహ వాహనం (ఉదయం 8 గంటలకు), ముత్యపుపందిరి వాహనం (రాత్రి 7 గంటలకు)
- అక్టోబరు 15 : కల్పవృక్ష వాహనం (ఉదయం 8 గంటలకు), సర్వభూపాల వాహనం (రాత్రి 7 గంటలకు)
- అక్టోబరు 16 : మోహినీ అవతారం (ఉదయం 8 గంటలకు), గరుడ వాహనం (సాయంత్రం 6:30 గంటలకు)
- అక్టోబరు 17 : హనుమంత వాహనం (ఉదయం 8 గంటలకు), పుష్పక విమానం (సాయంత్రం 4 గంటలకు), గజ వాహనం (రాత్రి 7 గంటలకు)
- అక్టోబరు 18 : సూర్యప్రభ వాహనం (ఉదయం 8 గంటలకు), చంద్రప్రభ వాహనం రాత్రి 7 గంటలకు)
- అక్టోబరు 19 : స్వర్ణరథం (ఉదయం 7 గంటలకు), అశ్వ వాహనం (రాత్రి 7 గంటలకు)
- అక్టోబరు 20 : చక్రస్నానం (ఉదయం 6 గంటలకు)

చిట్టీల పేరుతో మోసం.. రూ. 10 కోట్లతో పరారైన ప్రభుత్వ టీచర్

- సూర్యాపేట జిల్లాలో ఘటన
- కుటుంబంలో కలిసి పరారు
- కావడంతో వెలుగులోకి
- 12 గ్రామాల ప్రజలు, బంధువుల నుంచి భారీగా డబ్బు సేకరణ
- పక్కా ప్లాన్‌తో భూములు అమ్మి, హైదరాబాద్‌లో డ్రామా ఆడి పరారీ



2

శంషాబాద్ వద్ద హైవేపై కాలిబూడిదైన కారు.. సురక్షితంగా బయటపడ్డ డ్రైవర్

- హైదరాబాద్-బెంగళూరు హైవేపై కారులో చెలరేగిన మంటలు
- అప్రమత్తమై వాహనం నుంచి బయటకు వచ్చిన డ్రైవర్
- చూస్తుండగానే పూర్తిగా కాలిబూడిదైన కారు
- షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందని పోలీసుల అనుమానం
- ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేసిన ఫైర్ సిబ్బంది



ప్రీపెయిడ్ మొబైల్ యూజర్లకు శుభవార్త.. 30 రోజుల ప్లాన్ తప్పనిసరిగా అందించాలన్న ట్రాయ్

- ప్రీపెయిడ్ మొబైల్ వినియోగదారులకు అందుబాటులో ఇకపై 30 రోజుల ప్లాన్
- ఏడాదికి 13 సార్లు కాకుండా 12 సార్లు రీఛార్జ్
- డేటా లేకుండా కేవలం వాయిస్, ఎస్ఎంఎస్ ప్యాక్‌లు కూడా తప్పనిసరి
- ప్రతి నెలా ఒకే తేదీన రెన్యూవల్ చేసుకునేలా ప్రత్యేక ప్లాన్

నిత్యం నిఘా, డెస్క్ : దేశవ్యాప్తంగా ఉన్న ప్రీపెయిడ్ మొబైల్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం, టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) భారీ ఊరట కల్పించాయి. ఇకపై టెలికాం కంపెనీలు తప్పనిసరిగా 30 రోజుల వ్యాలిడిటీతో రీఛార్జ్ ప్లాన్‌లను అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాయి. అంతేకాకుండా, డేటా అవసరం లేని వారి కోసం కేవలం వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌లతో కూడిన ప్లాన్‌లను కూడా అందుబాటులో ఉంచాలని నిర్దేశించాయి. ఈ మేరకు "టెలికాం కన్స్యూమర్ ప్రొటెక్షన్ (పదమూడవ సవరణ) రెగ్యులేషన్స్, 2026"ను విడుదల చేశాయి. ఈ కొత్త నిబంధనల ప్రకారం, ప్రస్తుతం చాలా కంపెనీలు అందిస్తున్న 28 రోజుల ప్లాన్‌ల కారణంగా వినియోగదారులు ఏడాదికి 13 సార్లు రీఛార్జ్ చేసుకోవాల్సి వస్తోంది. తాజా ఆదేశాలతో ఇకపై 30 రోజుల ప్లాన్ తప్పనిసరి కావడంతో, ఏడాదికి 12 రీఛార్జ్‌లు సరిపోతాయి. వినియోగదారులకు మరింత సౌలభ్యం కల్పించేందుకు, ప్రతి నెలా ఒకే తేదీన రెన్యూవల్ అయ్యేలా ....



2

చిట్టీల పేరుతో మోసం..

రూ. 10 కోట్లతో పరారైన ప్రభుత్వ టీచర్

మొదటిపేజీ తరువాయి.. చిట్టీల పేరుతో ప్రజల నుంచి రూ.10 కోట్లకు పైగా వసూలు చేసిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు కుటుంబం కలిసి పరారైన ఘటన సూర్యాపేట జిల్లాలో కలకలం రేపింది. బాధితులు శనివారం జిల్లా ఎస్పీ నర సింహను కలిసి ఫిర్యాదు చేయడంతో ఈ భారీ మోసం వెలుగులోకి వచ్చింది. చివ్వెంల మండలం ఏనేగండి తండాకు చెందిన ఓ వ్యక్తి, ఆత్మకూర్ (ఎస్) మండలం శెట్టిగూడెం పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్నాడు. సూర్యాపే టలోని విద్యానగర్‌లో అద్దె ఇంట్లో నివసిస్తూ, ఆరేళ్లుగా చిట్టీల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. తన సొంత తండాతో పాటు చుట్టుపక్కల 12 గ్రామాల ప్రజలు, బంధువులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల వద్ద నమ్మకంగా ఉంటూ డబ్బులు కట్టించుకున్నాడు. ఒక్కొక్కరి నుంచి రూ.లక్ష నుంచి రూ.1.30 కోట్ల వరకు వసూలు చేశాడు. కొందరికి ప్రామిసరీ నోట్లు రాసి ఇవ్వగా, మరి కొందరికి నెలవారీగా అధిక లాభాలు ఇస్తానని నమ్మించాడు. ఇలా రూ.10 కోట్లకు పైగా సమీకరించాడు. అయితే, ఏడాదిగా డబ్బులు తిరిగి చెల్లిం చాలని బాధితులు ఒత్తిడి చేస్తుండటంతో వాయిదాలు వేస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలోనే, పరారయ్యేందుకు పక్కా ప్రణాళిక రచించాడు. తనకున్న 4 ఎకరాల భూమిలో ఎక్కువ భాగాన్ని ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించి, తన పేరిట కేవలం 13 గుంటలు మాత్రమే ఉంచుకున్నాడు. సుమారు పది రోజుల క్రితం, హైదరాబాద్‌లో ఓ ముఖ్యమైన వ్యక్తిని కలవాలని చెప్పి ఇద్దరు గ్రామస్థులను తనతో తీసుకెళ్లాడు. అక్కడ ఓ హోటల్‌లో కూర్చుని తాను అప్పుల్లో కూరుకుపోయానని చెప్పి, ఇప్పుడే వస్తానని చెప్పి వెళ్లిపోయాడు. ఆ తర్వాత తిరిగి రాకపోవడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు, సూర్యాపేట, తండాలోని అతడి ఇళ్లకు వెళ్లి చూడగా తాళాలు వేసి ఉన్నాయి. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు ఆ డబ్బును ఏం చేశాడనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

శంషాబాద్ వద్ద హైవేపై కాలిబూడిదైన కారు..

సురక్షితంగా బయటపడ్డ డ్రైవర్

మొదటిపేజీ తరువాయి.. శంషాబాద్ సమీపంలో హైదరాబాద్–బెంగళూరు జాతీయ రహదారిపై పెను ప్రమాదం తృటిలో తప్పింది. ప్రయాణిస్తున్న ఓ కారులో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహ రించడంతో ప్రాణనష్టం జరగలేదు. అయితే, కారు మాత్రం పూర్తిగా కాలి బూడిదైంది. వివరాల్లోకి వెళితే, హైదరాబాద్ నుంచి బెంగళూరు వైపు వెళుతున్న కారులో శంషాబాద్ వద్దకు రాగానే ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఇంజిన్ భాగం నుంచి పొగలు రావడాన్ని డ్రైవర్ వెంటనే గమ నించాడు. క్షణం కూడా ఆలస్యం చేయకుండా కారును రోడ్డు పక్కకు ఆపి, వాహనం నుంచి కిందకు దిగిపోయాడు. కొన్ని క్షణాల్లోనే మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడి కారును పూర్తిగా చుట్టుముట్టాయి. రహదారిపై వెళుతున్న ఇతర ప్రయాణికులు ఈ ఘటనను చూసి భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న ఆర్‌జీఐఏ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ ఇంజన్‌తో మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. అయితే, వారు వచ్చేసరికే కారు పూర్తిగా దగ్ధమైంది. ఇంజిన్ వేడెక్కడం లేదా షార్ట్ సర్క్యూట్ కార ణంగానే ఈ అగ్నిప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడం వల్లే ప్రాణాలతో బయటపడ్డారని తెలిపారు. ఈ ఘటనతో జాతీయ రహదారిపై కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

కోహ్లీ, గిల్ సెంచరీల మోత..

తొలి వన్డేలో టీమిండియా గ్రాండ్ విక్టరీ

మొదటిపేజీ తరువాయి.. వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియా అద్భుత విజయాన్ని అందుకుంది. పరుగుల వీరుడు విరాట్ కోహ్లీ (139 నాటౌట్), కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (110) శతకాలతో చెలరేగడంతో 296 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ కేవలం 2 వికెట్లు కోల్పోయి 41.4 ఓవర్లలోనే ఛేదించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1–0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో కోహ్లీ అరుదైన మైలురాయిని అందుకోవడంతో పాటు, తన వన్డే కెరీర్‌లో 54వ శతకాన్ని నమోదు చేశాడు. తిరువనంతపు రంలోని గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 295 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్ జాన్ క్యాంప్‌బెల్ (62) శుభారంభం అందించగా, మరో ఓపెనర్ జస్టిన్ గ్రీవ్స్ (101) అద్భుత సెంచరీతో జట్టును ఆదుకున్నాడు. ఆఖర్లో అమీర్ జంగూ (58 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌తో విండీస్‌కు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 40 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టగా, ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు తీశాడు. అనంతరం 296 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్‌కు రోహిత్ శర్మ (32) వేగవంతమైన ఆరంభం ఇచ్చాడు. అతను ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి విండీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 151 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పారు. గిల్ 108 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్సర్‌తో 110 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత కోహ్లీ తన విశ్వరూపం ప్రదర్శించాడు. కేవలం 88 బంతుల్లో 10 ఫోర్లు, 9 సిక్సర్లతో 139 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇరు జట్ల మధ్య రెండో వన్డే సెప్టెంబర్ 30న గౌహతిలో జరగనుంది.

కోహ్లీ అరుదైన రికార్డు

ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ వన్డే క్రికెట్‌లో 15,000 పరుగులు పూర్తి చేసిన రెండో భారత బ్యాటర్‌గా, ప్రపంచంలో రెండో ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. సచిన్ టెండూల్కర్ (18,426) మాత్రమే అతని కంటే ముందున్నాడు. అయితే, సచిన్ 377 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత సాధించగా, కోహ్లీ కేవలం 303 ఇన్నింగ్స్‌లలోనే ఈ మైలురాయిని అందుకొని అత్యంత వేగంగా 15,000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా నిలిచాడు.

మేడారం మినీ జాతర 2027 : తేదీలు ఖరారు!

మొదటిపేజీ తరువాయి..

మేడారం సమ్మక్క–సారలమ్మ మినీ జాతర 2027 తేదీలు అధికారికంగా విడుద లయ్యాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 17 నుంచి 20 వరకు నాలుగు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయని సమ్మక్క–సారలమ్మ పూజారుల సంఘం ప్రక టించింది. మహాజాతర లేని సంవత్సరంలో నిర్వహించే ఈ మినీ జాతరకు కూడా భక్తుల నుంచి మంచి స్పందన ఉంటుందని అంచనా వేస్తున్నారు. పూజారులు విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం తొలి రోజు ఫిబ్రవరి 17న సారలమ్మను గద్దెపైకి తీసుకురానున్నారు. సంప్రదాయ పూజా కార్యక్రమాలతో ఉత్సవా లు ప్రారంభం కానున్నాయి. రెండో రోజు ఫిబ్రవరి 18న సమ్మక్కను గద్దెపైకి తీసుకురా వడంతో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉంది. మూడో రోజు ఫిబ్రవరి 19న భక్తులు మొక్కులు చెల్లించుకోవడానికి ప్రత్యేకంగా అవకాశం కల్పించనున్నారు. నాలుగో రోజు ఫిబ్రవరి 20న సంప్రదాయ పద్ధతిలో జాతర ముగింపు కార్యక్రమాలు జరుగుతాయి. మేడారం జాతరకు ప్రత్యేకమైన సంప్రదా యం ఉంది. రెండేళ్లకోసారి మహాజాతర జరుగుతుంది. మహాజాతర లేని ఏడాదిలో మినీ జాతర నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. మహాజాతర సమయంలో రద్దీ కారణంగా మేడారం చేరుకోలేని భక్తులు, మొక్కులు తీర్చుకోలేకపోయినవారు ఈ మినీ జాతర సందర్భంగా అమ్మవార్లను దర్శించుకుంటారు. సమ్మక్క–సారలమ్మలను ఆదివాసీ గిరిజన దైవాలుగా కొలుస్తారు. గద్దెలపైకి తీసుకురావడం, పూజా కార్య క్రమాలు అన్నీ గిరిజన సంప్రదాయాల ప్రకారమే జరుగుతాయి. మేడారం మహా జాతర ఆసియాలోనే అతిపెద్ద గిరిజన ఉత్సవాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ నేపథ్యంలో మినీ జాతర కూడా తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల భక్తులను ఆకర్షిస్తుంది. తేదీలు ఖరారైన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించాల్సి ఉంటుంది. నాలుగు రోజుల పాటు భక్తుల రాకపోకలు పెరిగే అవకాశం ఉన్నందున తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, రవాణా, వాహనాల పార్కింగ్, భద్రత వంటి అంశాల్లో ముందస్తు ప్రణాళిక అవసరం. మేడారం పరి సరాల్లో ట్రాఫిక్ రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో వాహనాల రాకపోకలు, పార్కింగ్ విషయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల గకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని అధికారులు భావిస్తున్నారు. మినీ జాతర తేదీలు ప్రకటించిన వెంటనే భక్తుల్లో ఆసక్తి పెరిగింది. 2027 ఫిబ్రవరి 17 నుంచి 20 వరకు జరిగే ఈ ఉత్సవాలకు తెలంగాణతో పాటు పక్క రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలిరావచ్చని అంచనా. సమ్మక్క–సారలమ్మ అమ్మవార్లను దర్శిం చుకుని మొక్కులు చెల్లించుకోవాలనుకునే వారు ఇప్పటికే ప్రణాళికలు వేసుకోవడం మొదలుపెట్టారు.

సిరిసిల్ల వెళుతున్న రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ.. ప్రశ్నల వర్షం

మొదటిపేజీ తరువాయి..

8 వేల ఎకరాల భూమిపై శ్వేతపత్రం ఏది?

అసెంబ్లీలో సీఎం చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ, సిరిసిల్లలో బీఆర్ఎస్ నేతలు 8 వేల ఎకరాల భూమిని దోచుకున్నారని, అందులో 2,400 ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పడం నిరాధారమని కేటీఆర్ అన్నారు. 2014 నుంచి 2023 వరకు జిల్లాలో కేవలం 1,272 ఎకరాల భూ పంపిణీ జరిగిందని, అందులో సిరిసిల్ల నియోజకవర్గంలో 204 ఎకరాలు మాత్ర మేనని స్పష్టం చేశారు. "ఆ 8 వేల ఎకరాల భూమి ఎక్కడుంది? స్వాధీనం చేసుకున్న 2,400 ఎకరాలు ఏ మండలం, ఏ గ్రామం, ఏ సర్వే నంబర్‌లో ఉన్నాయి? ఆ వివరాలతో తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలి. రుజువు చేయలేకపోతే సిరిసిల్ల ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

నేతన్నల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు?

బీఆర్ఎస్ హయాంలో బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫాంలు, ఇతర ప్రభుత్వ ఆర్డర్లతో నేతన్నలకు రూ.3,313 కోట్ల విలువైన పని కల్పించి, వారి ఆదాయాన్ని రూ.20 వేలకు పెంచామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పథకాన్ని నిలిపివేసి, ఇతర ఆర్డర్లను దళా రులకు కట్టబెట్టి నేతన్నల ఉపాధిని దెబ్బతీసిందని ఆరో పించారు. "నేతన్నల బకాయిలు రూ.60 కోట్లు ఎప్పుడు చెల్లిస్తారు? నిలిపివేసిన 10% యార్న్ సబ్సిడీ, రూ.5 లక్షల నేతన్న బీమా ఎప్పుడు పునరుద్ధరిస్తారు? తేదీలు ప్రకటించాలి" అని ప్రశ్నించారు. వీవింగ్ పార్క్, అపరెల్ పార్క్ ప్రారంభించి కార్మికులను యజమానులుగా మార్చే ప్రణాళికలను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని నిలదీశారు.

రైతన్నకు ఇచ్చిన మాట ఏమైంది?

రైతుబంధును రూ.15 వేలకు పెంచుతామని, కౌలు రైతులకు కూడా ఇస్తామని హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. "ఎగ్గొట్టిన రైతుబంధు బకాయిలు, రూ.2 లక్షల రుణమాఫీ సంపూర్ణ అమలు, నిలిచిపోయిన రైతుబీమా పునరుద్ధరణ ఎప్పుడు చేస్తారు? స్పష్టమైన తేదీలు ప్రకటించాలి" అని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో రూ.1,604 కోట్లతో చేపట్టిన మల్కపేట రిజర్వాయర్ నుంచి అప్పర్ మానేరుకు నీటిని ఎప్పుడు తరలిస్తారో చెప్పాలన్నారు.

అభివృద్ధి, విద్య, సంక్షేమంపై ప్రశ్నల వర్షం

బీఆర్ఎస్ హయాంలో సిరిసిల్లను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చామని, రూ.400 కోట్లతో మంజూరైన జేఎన్‌టీయూ ఇంజి నీరింగ్ కాలేజీకి నిధులు ఎందుకు విడుదల చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. రూ.1,564 కోట్లతో సిరిసిల్ల పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.40 కోట్ల బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఆసరా పెన్షన్లను రూ.4 వేలకు ఎప్పుడు పెంచుతారని, 33 నెలలుగా మహిళలకు బాకీ ఉన్న రూ.82,500 మహాలక్ష్మి సాయం, కల్యాణలక్ష్మి తులం బంగారం హామీ ఏమైందని నిలదీశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థినులకు స్కూటీలు, ఆటో డ్రైవర్లకు రూ.12 వేల సాయం వంటి హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లను బీసీ–ఏలో చేర్చే హామీ, నిలిపివేసిన గొర్రెల పంపిణీ, చేపపిల్లల పంపిణీ, దళితబంధు, బీసీబంధు పథకాలను ఎప్పుడు పునరు ద్ధరిస్తారో చెప్పాలని కోరారు. సిరిసిల్ల గడ్డపైకి వస్తున్న ముఖ్యమంత్రి, ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పాలని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు.

ULC భూముల క్రమబద్ధీకరణకు సర్కార్ గ్రీన్ సిగ్నల్..!

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం తాజా ఆదేశాలతో ....

ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న అర్హత కలిగిన ULC కేసులను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన హామీలకు అను గుణంగా 22–A భూ సమస్యలను కూడా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇప్పటికే GO 118, GO 76లకు అనుగుణంగా కీలక ఉత్తర్వులు జారీ చేశామని, 22–A జాబితాలో ఉన్నప్పటికీ అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతి కల్పించినట్లు తెలిపారు. తాజాగా ULC పెండింగ్ దరఖాస్తులపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో భూ సమస్యల పరిష్కారానికి మరో ముందడుగు పడిందన్నారు. మిగిలిన 22–A సమస్యలను కూడా ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు.

ప్రీపెయిడ్ మొబైల్ యూజర్లకు శుభవార్త..

30 రోజుల ప్లాన్ తప్పనిసరిగా అందించాలన్న ట్రాయ్

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం తాజా ఆదేశాలతో ....

ఒక ప్రత్యేక ప్లాన్‌ను కూడా అందించాలని ట్రాయ్ టెలికాం సంస్థలను ఆదేశించింది. ఈ మార్పుల వెనుక రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా కీలక పాత్ర పోషించారు. వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు తాను ఈ విషయాన్ని మార్చి 11న పార్లమెంటులో ప్రస్తావిం చినట్లు ఆయన తెలిపారు. వినియోగదా రులకు సౌకర్యవంతమైన, సరసమైన ఆప్షన్లు ఇవ్వాలని కోరానని, తన విజ్ఞప్తిని మన్నించి ఈ సమస్యను పరిష్కరించి నందుకు కేంద్ర ప్రభుత్వానికి, ట్రాయ్‌కి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో వాయిస్, ఎస్ఎంఎస్ ప్లాన్‌లపై నిబంధనలు తెచ్చినా, కంపెనీలు ఎక్కువ వ్యాలిడిటీ ఉన్న డేటా–బండిల్డ్ ప్లాన్‌లనే ప్రోత్సహిస్తున్నాయని ట్రాయ్ గుర్తిం చింది. దీనివల్ల కేవలం వాయిస్ కాల్స్ కోసం మొబైల్ వాడే తక్కువ ఆదాయ వర్గాల వారు ఇబ్బంది పడుతున్నారని అభి ప్రాయపడింది. వినియోగదారులకు వారి అవసరాలు, ఆర్థిక స్తోమతకు అను గుణంగా రీఛార్జ్ చేసుకునే స్వేచ్ఛను కల్పించడమే ఈ కొత్త నిబంధనల లక్ష్యమని ట్రాయ్ స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో కోట్లాది మంది ప్రీపెయిడ్ వినియోగదారులకు ప్రయోజనం చేకూ రనుంది.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలి

- మామునూరు విమానాశ్రయానికి బాపూజీ పేరు పెట్టాలని డిమాండ్
- హనుమకొండ కలెక్టరేట్‌లో ఘనంగా జయంతి వేడుకలు



హనుమకొండ, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్, పద్మశాలి సంఘం నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను స్మరించుకున్నారు.

మామునూరు విమానాశ్రయానికి బాపూజీ పేరు పెట్టాలి

వరంగల్ ప్రజల చిరకాల స్వప్నమైన మామునూరు విమానాశ్రయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని బహుజన, పద్మశాలి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఉద్యమంతో పాటు సామాజిక న్యాయం, చేనేత కార్మికుల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

భారతరత్న ప్రకటించాలని డిమాండ్

తెలంగాణ సమాజానికి, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను గుర్తించి ఆయనకు దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని నాయకులు కోరారు. నిరుపేదలు, చేనేత కార్మికుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన బాపూజీ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, చేనేత ఐక్యవేదిక ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

నిధులు లేకుండా శంకుస్థాపనలు ఎందుకు?

- అభివృద్ధి పనుల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారు : బీజేపీ మాజీ కార్పొరేటర్ గుజ్జుల వసంత
- ప్రశ్నిస్తే కాంగ్రెస్ శ్రేణులు దౌర్జన్యంగా వ్యవహరించారని ఆరోపణ



హనుమకొండ, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కాకుండానే శంకుస్థాపనలు చేయడం ద్వారా ప్రజలను మభ్యపెట్టడం సరికాదని బీజేపీ నాయకురాలు, మాజీ కార్పొరేటర్ గుజ్జుల వసంత ఆరోపించారు. ఆదివారం హనుమకొండలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. హనుమకొండ 59వ డివిజన్‌లోని ఎక్సైజ్ కాలనీలో అభివృద్ధి పనులకు సంబంధించి అధికారికంగా నిధులు మంజూరు కాకపోయినా స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హడావుడిగా శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారని ఆమె విమర్శించారు. నిధులు మంజూరు కానప్పుడు శంకుస్థాపనలు చేయడం వల్ల ప్రజలకు ఏం ప్రయోజనమని ప్రశ్నించారు. ఈ విషయాన్ని క్షేత్ర స్థాయిలో ప్రశ్నించిన తనపై స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా స్పందించి దౌర్జన్యంగా వ్యవహరించారని గుజ్జుల వసంత ఆరోపించారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించడం తన బాధ్యత అని, అందుకు అడ్డంకులు సృష్టించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. "డివిజన్ అభివృద్ధిపై, ప్రజల సమస్యలపై ప్రశ్నించడమే నేను చేసిన తప్పా?" అని ఆమె కాంగ్రెస్ నాయకత్వాన్ని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ఎలాంటి బెదిరింపులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. కాలనీల్లో అభివృద్ధి పనులకు వాస్తవంగా నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని గుజ్జుల వసంత తెలిపారు. సమావేశంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

- ప్రజాసేవకే ప్రాధాన్యతనిచ్చిన గొప్ప నాయకుడు బాపూజీ
- జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు





వరంగల్, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మశ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని బీజేపీ రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కొత్తవాడ గోపాలస్వామి గుడి సర్కిల్ వద్ద ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కూచన క్రాంతి, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నే రవీందర్ ఆధ్వర్యంలో బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావుతో పాటు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడంతో పాటు తెలంగాణ ప్రజల హక్కుల సాధన కోసం ఆయన చేసిన పోరాటం, త్యాగం భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. పదవుల కంటే ప్రజాసేవకే ప్రాధాన్యతనిచ్చిన గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. బాపూజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిద్ధం నరేష్, సీనియర్ నాయకులు రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, రాష్ట్ర నాయకులు త్రీ లోకేశ్వరరావు, బైరి మురళీకృష్ణ, ముంద్రాతి వెంకటేశ్వర్లు, బైరి శ్యాంసుందర్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నే రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు పేరాల భాస్కర్, కోమాకుల నాగరాజు, విక్రం, బండి సుజాత, శివప్రసాద్, జిల్లా నాయకులు గుర్రాల చంద్రమౌళి, కొంతం సంగీత్, గుర్రపు సత్యనారాయణ, గుంతిక శ్రీధర్, వల్లెల రమేష్, శోభా తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసన్న వేడుకకు హాజరైన వాడ బలిజ సేవా సంఘం నేతలు

ఏటూరునాగారం, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం వాడగూడెంలో వాడ బలిజ సేవా సంఘం మండల అధ్యక్షుడు అంగాల వీరన్న కుమారుడి అన్నప్రసన్న వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు వాడ బలిజ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు హాజరై చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వాడ బలిజ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డర్ర దామోదర్, రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జున రావు, రాష్ట్ర కోశాధికారి బొగట రమణయ్య, రాష్ట్ర సీనియర్ నాయకుడు గార పోశాలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు తోట ప్రశాంత్, ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు గగూరి రమేష్, రాష్ట్ర యువ నాయకులు బొగట నగేష్, బొగట శేఖర్, పవన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారికి శుభాకాంక్షలు తెలిపి, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఎదగాలని ఆకాంక్షించారు.



పాత్రికేయుల సంక్షేమమే మా ప్రధాన అజెండా

- మంథని జ్యోతి కొండెల మారుతి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘన సన్మానం



పెద్దపల్లి జిల్లా/ మంథని, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): పాత్రికేయుల సంక్షేమమే తమ ప్రధాన అజెండా అని మంథని జ్యోతి కొండెల మారుతి అన్నారు. ఆదివారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్‌లో మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండెల మారుతి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై ఆయన చూపుతున్న చొరవతో పాటు విద్యార్థి, యువత హక్కుల కోసం చేస్తున్న పోరాటాలను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొడారి మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మహావాది సతీష్ కుమార్ అభినందించారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న మారుతిని వారు కొనియాడారు. మంథని ప్రాంతంలోని విద్యార్థుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణతో పాటు స్థానిక సమస్యలపై గళం విప్పడంలో కొండెల మారుతి చేస్తున్న సేవలు అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. విద్యార్థి, యువతను సమన్వయం చేస్తూ వ్యవస్థాపక అధ్యక్షుడిగా ముందుండి నడిపిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాత్రికేయులు ఎగోలపు సంతోష్ గౌడ్, కాచర్ల శంకర్, మంథని లక్ష్మణ్, రామడుగు సాయి శ్రీనివాస్, మెడగొని రాజమౌళి గౌడ్, కాశీపేట శ్రీకాంత్, మాదేశి శ్రావణ్, ఎండీ సుభాన్, రావుల రాజ్ కుమార్, కావేటి సమ్మయ్య, అమ్ము శ్రీనివాస్‌తో పాటు స్థానిక ప్రముఖులు పాల్గొని కొండెల మారుతికి శుభాకాంక్షలు తెలిపారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

- జయంతి సందర్భంగా కాటాపురం లో విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు..



ములుగు జిల్లా/ తాడ్వాయి, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా తాడ్వాయి మండలం కాటాపురం గ్రామంలో ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం, సమాజ సేవకు అంకితమైన ఆయన జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్నాటి సత్యం, ఉప్పలి శివ, పుష్ప వెంకటేశ్వర్లు, సాంబారు రాజేశం, న్యాతని రామ్మోహన్, రామారావు, బాషాని , ముంద్రాతి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విశ్వబ్రాహ్మణ జర్నలిస్టుల అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షుడిగా చెల్లోజు నవీన్ చారి

- జర్నలిస్టులు ఐక్యతతో పోరాడి హక్కులు సాధించుకోవాలి: తుమ్మలూరు సత్యనారాయణ



జనగామ జిల్లా, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): తెలంగాణ విశ్వబ్రాహ్మణ జర్నలిస్టుల అసోసియేషన్ జనగామ జిల్లా నూతన అధ్యక్షుడిగా జనగామ పట్టణానికి చెందిన చెల్లోజు నవీన్ కుమార్ చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జనగామ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి తెలంగాణ విశ్వబ్రాహ్మణ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మలూరు సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. రాష్ట్ర అధికార ప్రతినిధి ఓదెల సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మలూరు సత్యనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్యతతో పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. సమాజంలో విశ్వబ్రాహ్మణులు వెనుకబడి ఉన్నారని, వారి అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు విశ్వబ్రాహ్మణ జర్నలిస్టులకు ప్రత్యేక హక్కులు, సంక్షేమ పథకాలు కల్పించాలని కోరారు. అనంతరం జనగామ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా బతోజు రవికుమార్, జిల్లా అధ్యక్షుడిగా చెల్లోజు నవీన్ చారి, ప్రధాన కార్యదర్శిగా దిగోజు సాంబయ్య, కోశాధికారిగా సాతెల్లి రాజు, ఉపాధ్యక్షుడిగా వర్ధమాన్ శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా ఇలా సోమ నరసింహ చారి, సూతోజు వీరాచారి, ప్రచార కార్యదర్శిగా చేన్నోజు సాహిత్ కుమార్, గౌరవ సలహాదారుగా శశిధర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అలుగూరి హరినాథ్ బాబు, రాష్ట్ర కార్యదర్శి కలకోటి వీరభద్ర చారి, జిల్లా నాయకులు విష్ణు, కుల సంఘాల నాయకులు దిగోజు నరసింహ చారి, నా రోజు రామేశ్వరాచారి, వల్లబోజు చక్రపాణి, బతోజు సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

తోకల మధునమ్మ ప్రథమ వర్ధంతి సభలో నిత్యం నిఘా బృందం

- వర్ధంతి సభలో పాల్గొని నివాళులర్పించిన చీఫ్ ఎడిటర్ బూర నగేష్ గౌడ్, మీడియా మిత్రులు



వరంగల్, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి) : ఏఎన్ఐ న్యూస్ వరంగల్ రిపోర్టర్, టీఎస్జేయూ ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ తల్లి, కీర్తిశేషులు తోకల మధునమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో నిత్యం నిఘా చీఫ్ ఎడిటర్ బూర నగేష్ గౌడ్, టిఎస్ జేయు హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దొరి హరికృష్ణ మరియు TUWJ(143) TEMJU హన్మకొండ జిల్లా అధ్యక్షులు, ఐ న్యూస్ బ్యూరో బూర ప్రశాంత్ మీడియా మిత్ర బృందం పాల్గొని నివాళులుర్పించారు. ఈ సందర్భంగా మధునమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె సేవలను, కుటుంబానికి అందించిన తోడ్పాటును స్మరించుకున్నారు. అనంతరం తోకల అనిల్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ సమాచార కమిషనర్

- ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వచనం పొందిన పి.వి. శ్రీనివాస్ రావు



హన్మకొండ/ భద్రకాళి దేవాలయం , సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): తెలంగాణ సమాచార కమిషనర్ పి.వి. శ్రీనివాస్ రావు ఆదివారం వరంగల్‌లోని చారిత్రక భద్రకాళి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి శేష వస్త్రాలను బహూకరించి మహా దాశీర్వచనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ విశేషాలు, అమ్మవారి ఆలయ ప్రాశస్త్యాన్ని ఆయనకు వివరించారు.

రెడ్‌క్రాస్ పెద్దపల్లి జిల్లా శాఖకు నూతన కార్యవర్గం



పెద్దపల్లి జిల్లా / మంథని, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా శాఖకు నూతన కార్యవర్గం కొలువుదీరింది. శనివారం నిర్వహించిన ఎన్నికల్లో వివిధ హోదాలకు సభ్యులు ఎన్నిక కాగా, ఎన్నికల ఫలితాలను సెప్టెంబర్ 26న ఎన్నికల కార్యాలయం ప్రకటించింది.నూతన కార్యవర్గం చైర్మన్‌గా ఎరబటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్‌గా సాధుల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా పంపటి శ్రీకాంత్ ఎన్నికయ్యారు. రాష్ట్ర నిర్వహణ కమిటీ సభ్యుడిగా కావేటి రాజగోపాల్ ఎన్నికైనట్లు ఎన్నికల కార్యాలయం వెల్లడించింది.జిల్లా నిర్వహణ కమిటీ సభ్యులుగా ఉప్పు రాజ్‌కుమార్, గంట్ల రామచంద్రరెడ్డి, మహమ్మద్ అబ్దుల్ మోయిద్, మెడగోని వెంకటేష్, అల్వూరి సంపత్‌రావు, వేల్పుల రమేష్, గూళ్ల అంజన్‌కుమార్, దుడం వెంకట సాంబమూర్తి ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గం రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను కొనసాగించనుంది. ప్రజలకు సేవలు అందించడంతో పాటు విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో సహాయక కార్యక్రమాలు చేపట్టడంలో కమిటీ కీలకంగా వ్యవహరించనుంది.ఎన్నికల కార్యాలయం వెల్లడించిన వివరాల ప్రకారం నూతన కార్యవర్గం పదవీకాలం ఎన్నిక జరిగిన తేదీ నుంచి మూడు సంవత్సరాలు కొనసాగనుంది. ప్రస్తుత కమిటీ పదవీకాలం 2029 అక్టోబర్ 5తో ముగియనుంది. ఎన్నికల వివరాలను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి, ముఖ్య కార్యనిర్వహణ అధికారికి సమాచారం కోసం పంపినట్లు ఎన్నికల కార్యాలయం పేర్కొంది.

శ్రీధర్‌బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

- పుట్ట మధు వ్యాఖ్యలను ఖండించిన మంథని కాంగ్రెస్ నాయకులు



పెద్దపల్లి జిల్లా / మంథని, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): రాష్ట్ర మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మంథని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ శ్రీధర్‌బాబుపై వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ఇకపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే రాజకీయంగా తగిన రీతిలో స్పందిస్తామని తెలిపారు. పుట్ట మధు అసత్య ప్రచారాలను మానుకోవాలని కోరారు.గత పదేళ్లలో పుట్ట మధు వ్యవహారశైలిని ప్రజలు గమనించారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. వెంకటాపూర్ పరిధిలో భూముల వ్యవహారానికి సంబంధించి పుట్ట మధుపై పలు ఆరోపణలు ఉన్నాయని వారు తెలిపారు. రచ్చపల్లి గ్రామస్తులు పునరావాస ప్యాకేజీ ద్వారా వచ్చిన డబ్బులతో వెంకటాపూర్‌లో భూములు కొనుగోలు చేసిన సందర్భంలో వారిపై ఒత్తిడి తెచ్చి భూములు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారంటూ ఆరోపించారు. ఈ ఆరోపణలపై పుట్ట మధు స్పందనను వారు వెల్లడించలేదు. శ్రీధర్‌బాబు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నారని, పేద విద్యార్థులకు ఉచిత శిక్షణ, విద్యా సామగ్రి అందించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలను అమలు చేస్తోందని, ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూడా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. దళితులకు భూముల పంపిణీ అంశంపై కూడా కాంగ్రెస్ నాయకులు పుట్ట మధును ప్రశ్నించారు. దుద్దిళ్ల శ్రీపాదరావు, శ్రీధర్‌బాబు హయాంలో ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన వారికి భూముల పట్టాలు అందించినట్లు పేర్కొంటూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతమందికి భూములు పంపిణీ చేశారో వెల్లడించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ ప్రశ్నించారు. మహనీయుల జయంతి, వర్ధంతులను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తూ వారి ఆశయాల సాధనకు కృషి చేస్తోందని నాయకులు తెలిపారు. శ్రీధర్‌బాబు, శ్రీనుబాబుపై వ్యక్తిగత ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు చేయకుండా రాజకీయ విమర్శలను విధానపరమైన అంశాలకే పరిమితం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, విద్యుత్ బోర్డు సభ్యుడు శశిభూషణ్ కాచే, మున్సిపల్ చైర్మన్ వోద్నాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మాజీ మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమాదేవి, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, మాజీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్‌తో పాటు సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, పార్టీ అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వరల్డ్ టూరిజం డే వేడుకల్లో గుండు సుధారాణి

- పర్యాటక రంగ అభివృద్ధిపై కార్యక్రమంలో ప్రసంగించిన కుడా చైర్‌పర్సన్
- ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, కలెక్టర్ డాక్టర్ సత్యశారదతో కలిసి పాల్గొన్న సుధారాణి





వరంగల్, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): వరల్డ్ టూరిజం డే సందర్భంగా ఆదివారం సాయంత్రం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్‌పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు, జీడబ్ల్యూఎంసీ మాజీ మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యుడు బసవరాజు సారయ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న గుండు సుధారాణి ప్రసంగించారు. వరంగల్ ప్రాంతంలోని పర్యాటక ప్రాధాన్యత, చారిత్రక కట్టడాలు, పర్యాటక అభివృద్ధికి సంబంధించిన అంశాలపై కార్యక్రమంలో చర్చించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖైరబోయిన దామోదర్ యాదవ్, బిల్లా శ్రీకాంత్, సాగర్ల శ్రీనివాస్, గుండు పూర్ణచందర్, జినుక రమేష్, శంకేసి అనిల్ కుమార్‌తో పాటు పర్యాటక శాఖ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

- కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం
- విశ్వవిద్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



హన్మకొండ/ కే యూ, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు, సేవలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయం బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ బి. సతీష్ ఆధ్వర్యంలో పరిపాలనా భవనంలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజాసేవకు అంకితమైన మహనీయుడని పేర్కొన్నారు. సామాజిక సేవ, ప్రజా హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటం, ఉద్యమ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కేయూలో ఘనంగా వరల్డ్ టూరిజం డే–2026 వేడుకలు



హన్మకొండ/కే యూ , సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): కాకతీయ విశ్వవిద్యాలయం హిస్టరీ అండ్ టూరిజం మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో వరల్డ్ టూరిజం డే–2026 వేడుకలను ఆదివారం విభాగం సెమినార్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. “డిజిటల్ అజెండా అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టు రీడిజైన్ టూరిజం” అనే ఇతివృత్తంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. హిస్టరీ అండ్ టూరిజం మేనేజ్‌మెంట్ విభాగాధిపతి, యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ పర్యాటక రంగంలో డిజిటల్ సాంకేతికత, కృత్రిమ మేధస్సు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో పర్యాటక రంగం కూడా ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని పర్యాటక కేంద్రాల అభివృద్ధి, ప్రచారం, నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. భారతదేశానికి ఉన్న గొప్ప చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. చారిత్రక ప్రదేశాలు, పురాతన కట్టడాలు, వారసత్వ సంపదను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజలకు చేరువ చేయాలని పేర్కొన్నారు. పర్యాటక రంగ అభివృద్ధిలో డిజిటల్ సాంకేతికత, కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషించగలవని తెలిపారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యుడు డాక్టర్ చిర్రా రాజు, హిస్టరీ అండ్ టూరిజం మేనేజ్‌మెంట్ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్ డాక్టర్ దామెర భిక్షపతి, డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ సుమంత్, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు. విభాగం అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

ములుగులో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

- తెలంగాణ ఉద్యమంలో బాపూజీ పాత్ర, బీసీల అభ్యున్నతికి చేసిన సేవలు స్మరణీయం
- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి. రామ్మోహన్



ములుగు జిల్లా , సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మశాలి సమాజ ప్రముఖుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం ములుగు జిల్లా సంక్షేమ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి. రామ్మోహన్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను, తెలంగాణ ఉద్యమంలో పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.సామాజిక అభివృద్ధి, ప్రజా హక్కుల కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చిప్ప అశోక్, జిల్లా గౌరవ అధ్యక్షుడు డి.పి. జనార్ధన్, జిల్లా కన్వీనర్ గుర్రపు శ్రీధర్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి జిల్లా అధ్యక్షుడు ఏళ్ల మధుసూదన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్వరపు వేణుగోపాల్, చేనేత సహకార సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు కందగట్ల సారయ్య, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బాసని రామూర్తి, ముంజాల బిక్షపతి, స్వాతంత్ర్య సమరయోధుడు చిందం రాయమల్లు, బీసీ సంక్షేమ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

- స్వాతంత్ర్యోద్యమం, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోరాటం స్ఫూర్తిదాయకం
- జయంతి సందర్భంగా నివాళులర్పించిన భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



భూపాలపల్లి, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజా సేవకు, సామాజిక న్యాయానికి అంకిత మైన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. స్వాతంత్ర్యోద్యమంతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన బాపూజీ ఆశయాలు, సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, ఆర్ఐ రత్నం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు

- సర్పంచ్ ధరావత్ రాజమణి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ
- అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందేలా కృషి చేస్తాం



ఇప్పలగడ్డ, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): నర్మెట మండలం ఇప్పలగడ్డ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ ధరావత్ రాజమణి (రాజు నాయక్) చేతుల మీదుగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజమణి మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇట్టబోయిన సురేష్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి కనకయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బండి మోహన్, ఇట్టబోయిన ప్రతాప్, ఇట్టబోయిన కనకరాజు, బండి వెంకన్న, బానోత్ రాజు, ఇట్టబోయిన స్వామి, బండి రాజు, మేకల మల్లేష్, ద్దుల నరసింహులు, బానోత్ రాజేందర్, బానోత్ బాలు, బండి నరసింహులు, బండి సిద్ధులు, ఇట్టబోయిన వీరయ్య, గ్రామ సిబ్బంది వద్దుల కర్ణాకర్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మూడు దశాబ్దాల సేవలకు ఘన సన్మానం

- ఉద్యోగ విరమణ సందర్భంగా ఎర్ర తిరుపతి – రాధ దంపతులకు సత్కారం
- ఉపాధ్యాయ సంఘ బలోపేతానికి తిరుపతి సేవలు అభినందనీయం : ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి

హనుమకొండ/ హసన్‌పర్తి, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): ఉపాధ్యాయ వృత్తిలో మూడు దశాబ్దాలపాటు సేవలందించి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పీఆర్‌టీయూటీఎస్ ప్రధాన కార్యదర్శి ఎర్ర తిరుపతి ఉద్యోగ విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించారు. హసన్‌పర్తి మండలం చింతగట్టు పరిధిలోని ఎంటీఆర్ గార్డెన్స్‌లో ఆదివారం పీఆరటీయూటీఎస్ ఎల్కతుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ అభినందన, సన్మాన సభ నిర్వహించారు.కార్యక్రమానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎర్ర తిరుపతి–రాధ దంపతులను శాలువాలు, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయడంతో పాటు ఉపాధ్యాయ సంఘం బలోపేతానికి ఎర్ర తిరుపతి అందించిన సేవలు అభినందనీయమన్నారు. ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగ బాధ్యతల నుంచి వైదొలగడమే తప్ప సమాజ సేవకు ముగింపు కాదని పేర్కొన్నారు. తన అనుభవంతో సమాజ సేవలో మరింత చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. గత 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా పనిచేసిన ఎర్ర తిరుపతి అనేక మంది విద్యార్థులకు విద్యా బోధనతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించారని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించడం గర్వకారణమన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనతో పాటు విద్యారంగ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తుచేశారు. అనంతరం ఎర్ర తిరుపతి–రాధ దంపతులకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం దంపతులు ఆరోగ్యంగా, ఆనందంగా జీవిస్తూ తమ అనుభవాన్ని సమాజానికి అందించాలని పలువురు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్, ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారులు, మండల అధికారులు, వివిధ మండలాల ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో ఆనంది అదుర్స్





పెద్దపల్లి జిల్లా / కమాన్‌పూర్, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ జూనియర్స్ చాంపియన్‌షిప్‌లో కమాన్‌పూర్‌కు చెందిన నల్లవెల్లి ఆనంది సత్తా చాటింది. అండర్–18 విభాగంలో 200 మీటర్లు, 400 మీటర్ల పరుగుపందెంలో అద్భుత ప్రతిభ కనబరిచి రెండు స్వర్ణ పతకాలను కైవసం చేసుకుంది. రాష్ట్ర స్థాయి పోటీల్లో రెండు స్వర్ణ పతకాలు సాధించిన ఆనంది, తమిళనాడు రాష్ట్రంలోని చెన్నెలో అక్టోబర్ 23 నుంచి 27 వరకు జరగనున్న జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైంది. రాష్ట్ర స్థాయిలో సత్తాచాటి జాతీయ పోటీలకు అర్హత సాధించడంతో క్రీడాభిమానులు ఆమెను అభినందిస్తున్నారు. ఆనంది విజయంపై రాష్ట్ర అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి సారంగపాణి, సంయుక్త కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, కోచ్ సుబ్బారావు అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

స్వర్ణ నంది పురస్కారం అందుకున్న హింగే భాస్కర్‌కు ఘన సన్మానం

- రైతుల సమస్యల పరిష్కారానికి హింగే భాస్కర్ కృషి అభినందనీయం
- తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు, రైతుల అభినందనలు



హన్మకొండ/ఎల్కతుర్తి, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): వ్యవసాయ రంగంలో రైతులకు అందిస్తున్న సేవలను గుర్తించి స్వర్ణ నంది పురస్కారం అందుకున్న రైతు నాయకుడు హింగే భాస్కర్‌ను తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు, రైతులు ఘనంగా సన్మానించారు. ఆదివారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న హింగే భాస్కర్‌కు స్వర్ణ నంది పురస్కారం లభించడం రైతు సమాజానికి గర్వకారణమన్నారు. వ్యవసాయ రంగంలో ఆయన అందిస్తున్న సేవలకు ఈ పురస్కారం గుర్తింపుగా నిలుస్తుందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం భవిష్యత్తులోనూ మరింతగా కృషి చేస్తూ, వారి సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి సలహాదారు సకినే సుధాకర్, రైతులు ఎర్రబెల్లి రవీందర్, భాషబోయిన కుమారస్వామి యాదవ్, వీరస్వామి, గూడెల్లి రాములు తదితరులు పాల్గొని హింగే భాస్కర్‌ను అభినందించారు.

'ఓటు చోరీ' ఆరోపణలపై 28న కాంగ్రెస్ నిరసన

- హనుమకొండ కలెక్టరేట్ వద్ద ఆందోళనకు పార్టీ శ్రేణుల సమీకరణ
- ఎల్కతుర్తి మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని ముప్పు శ్రీనివాస్ పిలుపు



హన్మకొండ/ఎల్కతుర్తి, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): కేంద్ర ఎన్నికల సంఘం పరిధిలో 'ఓటు చోరీ' జరిగిందంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు నిరసనగా, ఏఐసీసీ పిలుపు మేరకు సోమవారం హనుమకొండ కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ తెలిపారు. సెప్టెంబర్ 28న ఉదయం 11 గంటలకు హనుమకొండ కలెక్టరేట్ వద్ద నిర్వహించే కార్యక్రమానికి ఎల్కతుర్తి మండలంలోని సర్పంచ్‌లు, సహకార సంఘాల డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామశాఖ అధ్యక్షులు, మండల నాయకులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ఎన్నికల వ్యవస్థలో అక్రమాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోందని, వాటిని నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ముప్పు శ్రీనివాస్ తెలిపారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

521 మందికి వైద్య పరీక్షలు..
ఉచితంగా మందుల పంపిణీ



ఏటూరునాగారం, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): మారుమూల గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఐటీడీఏ ఏటూరునాగారం ఆధ్వర్యంలో చిన్నబోయినపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆదివారం మెగా వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో సమన్వయంతో ఎయిమ్స్ బీబీనగర్, ప్రతిమ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌తో పాటు ఐటీడీఏ పరిధిలోని వైద్య బృందాల సహకారంతో శిబిరాన్ని నిర్వహించారు.శిబిరంలో మొత్తం 521 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈసీజీ, స్కానింగ్, వివిధ ప్రయోగశాల పరీక్షలతో పాటు మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించేందుకు మామోగ్రామ్ వంటి ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు.దంత, కంటి, ఎముకలు, చిన్నపిల్లల వైద్యం, చర్మవ్యాధులు, చెవి–ముక్కు–గొంతు తదితర విభాగాలకు చెందిన వైద్య నిపుణులు ప్రజలకు సేవలు అందించారు. అవసరమైన వారికి తదుపరి పరీక్షలు, చికిత్సకు సంబంధించిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ పోరిక బలరాం నాయక్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో శిబిరాన్ని పరిశీలించి వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మారుమూల గిరిజన ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా వైద్య బృందాలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వైద్య నిపుణులు సూచించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, వ్యాయామం, యోగా వంటి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటించడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నియంత్రించవచ్చని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎయిమ్స్ బీబీనగర్, ప్రతిమ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ వైద్యులు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. క్రాంతి కుమార్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంగెంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి

- చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు.. పండ్ల పంపిణీ
- బాపూజీ ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి : కందగట్ల నరహరి





వరంగల్/ సంగెం, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను సంగెం మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడంతో పాటు పండ్లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో సంగెం సర్పంచ్ పేర్ల లలిత రమేష్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధికార ప్రతినిధి కందగట్ల నరహరి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్యోద్యమం, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమంతో పాటు నిజాం, రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆయన పాల్గొన్నారని గుర్తుచేశారు. 1952 నుంచి 1971 వరకు ఎమ్మెల్యేగా, డిప్యూటీ స్పీకర్‌గా, మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన బాపూజీ 1969లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవికి రాజీనామా చేశారని తెలిపారు.బడుగు, బలహీన వర్గాలతో పాటు చేనేత కార్మికుల సంక్షేమం కోసం బాపూజీ జీవితాంతం పోరాడారని, ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్ తీరంలోని 'జలదృశ్యం' నివాసం తెలంగాణ రాజకీయ చరిత్రలో కీలక ఘట్టాలకు వేదికగా నిలిచిందని గుర్తుచేశారు. తెలంగాణ కోసం బాపూజీ చేసిన పోరాటాలు, త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆగపాటి రాజు, సంగెం పద్మశాలి సంఘం అధ్యక్షుడు బిట్ల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, మెట్టుపల్లి రమేష్, కోడూరి సదయ్య, అప్పల కవిత, వార్డు సభ్యులు ఉండ్రిల మల్లికార్జున్, గొల్ల సందీప్, మెట్టుపల్లి కృష్ణ, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు ఇప్పకాయల రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల మనోహర్, కమిటీ సభ్యులు బిట్ల రామకృష్ణ, కందకట్ల వెంకటేశ్వర్లు, కందకట్ల సంపత్, ఇప్పకాయల విజయ్ ప్రకాష్, పేరాల లక్ష్మీనరసయ్య, అందే కృష్ణమూర్తి, బిట్ల లక్ష్మణ్, బిట్ల రామ్మూర్తి, బిట్ల వేణు, నల్ల రాజు, నల్ల శంకర్, చిందం వీరస్వామి, కొంతం వేణు, వీరేశం సుధాకర్, పులిపాటి మధు, రాజా నరేందర్, కటకం బిక్షపతి, బూర ప్రకాష్, గుల్లపల్లి చంద్రశేఖర్, ఊరుగొండ రాజు, పులిపాటి రాజు తదితరులతో పాటు పద్మశాలి సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సీకేఎం ఆసుపత్రిలో కుక్కల బెడద

- ఆసుపత్రి ప్రాంగణంలో యథేచ్ఛగా సంచరిస్తున్న వీధి కుక్కలు
- రోగులు, సహాయకుల్లో ఆందోళన.. ఆసుపత్రి యాజమాన్యం స్పందించాలని డిమాండ్

వరంగల్, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి) : వరంగల్‌లోని సీకేఎం ఆసుపత్రిలో వీధి కుక్కల బెడద రోగులు, వారి సహాయకులకు ఆందోళన కలిగిస్తోంది. ఆసుపత్రి ప్రాంగణంలోకి కుక్కలు యథేచ్ఛగా ప్రవేశించి సంచరిస్తుండటంతో రోగులు, వారి వెంట వచ్చే కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది.ఆసుపత్రికి ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో రోగులు, వారి సహాయకులు వస్తుంటారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో కుక్కలు గుంపులుగా సంచరిస్తుండటంతో ఆసుపత్రి ప్రాంగణంలో భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు కుక్కల బారిన పడే ప్రమాదం ఉందని పలువురు పేర్కొంటున్నారు.



ఆసుపత్రి పరిసరాల్లో చెత్త, ఆహార వ్యర్థాలు పేరుకుపోతే వాటి కారణంగా కుక్కలు అక్కడికి చేరే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు కుక్కల నియంత్రణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రోగులకు వైద్యం అందించే ఆసుపత్రి ప్రాంగణంలోనే కుక్కల సంచారం కొనసాగడం పట్ల ఆసుపత్రి యాజమాన్యం, సంబంధిత మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని రోగులు, వారి సహాయకులు కోరుతున్నారు.



కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

- బీసీ సంఘాలు, నాయకులు, ప్రజలకు పిలుపు
- జయంతి కార్యక్రమంలో పద్మశాలి, బీసీ సంఘాల నాయకులు

ములుగు జిల్లా/ములంపల్లి, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను పురస్కరించుకుని ములంపల్లి మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చిప్ప అశోక్, బీసీ సంక్షేమ సంఘం ములంపల్లి మండల అధ్యక్షుడు మాచర్ల రవి, కులబాంధవులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొని బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ బీసీల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు బీసీ సంఘాలు, నాయకులు, ప్రజలు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక సమానత్వం, బీసీల హక్కుల సాధన కోసం బాపూజీ చూపిన మార్గంలో నడవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు, కులబాంధవులు పాల్గొన్నారు.



పరకాలలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి

- బాపూజీ సేవలు, త్యాగాలు స్ఫూర్తిదాయకం
- పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు

పరకాల, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): పరకాల పట్టణంలో తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒంటేరు శ్రవణ్ కుమార్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడు తూ వెనుకబడిన వరాల అభ్యున్నతికి, చేనేత కార్మికుల సంక్షేమానికి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన త్యాగాలు, పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీనివాస చేనేత సహకార సంఘం పరకాల ఉపాధ్యక్షుడు దార్న వేణుగోపాల్, 21వ వార్డు కౌన్సిలర్ సుధమల్ల రమేష్, ఈగ సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.



అనారోగ్యంతో మనస్తాపం.. వ్యక్తి మృతి

- కోతులనడుమ గ్రామంలో విషాద ఘటనపోలీసుల కేసు నమోదు.. దర్యాప్తు ప్రారంభం

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన ఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎర్రోళ్ల సమ్మయ్య (48) కొంతకాలంగా రక్తపోటు, మధుమేహ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు.ఇటీవల ఆరోగ్య సమస్యలు తీవ్రం కావడంతో సమ్మయ్య మనస్తాపానికి గురైనట్లు పోలీసులు తెలిపారు. సెప్టెంబర్ 26న సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు పేర్కొన్నారు. ఘటనను గుర్తించిన కుటుంబ సభ్యులు, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.మృతుడి భార్య సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్కతుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడవుతాయని పేర్కొన్నారు.



41 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు

వరంగల్, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): వరంగల్ నగరంలోని రంగసాయిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 1984–85 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 41 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుని ఆనందంగా గడిపారు.ఆర్గనైజర్లు పుప్పాల సువర్ణ, పర్వీన్, చిదురాల నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాలు, ప్రాంతాల నుంచి 31 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తమ విద్యాభ్యాస రోజుల్లోని మధుర జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకున్నారు. అనంతరం పాటలు పాడుతూ, బతుకమ్మ ఉయ్యాల ఆటలు ఆడుతూ, నృత్యాలతో సందడి చేశారు. 41 ఏళ్ల తర్వాత కలుసుకున్న ఆనందాన్ని ఉత్సాహంగా పంచుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా



నిర్వహించిన ఆర్గనైజర్లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం అందరికీ భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థుల కలయికతో పాఠశాల ప్రాంగణంలో ఆత్మీయ వాతావరణం నెలకొంది.

ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

- విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం: మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్ ప్రతిభారెడ్డి
- ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం



మహబూబాబాద్ జిల్లా/ తొర్రూరు, సెప్టెంబర్ 27 (నిత్యం నిఘా ప్రతినిధి): హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని సామాజిక సేవాతత్పరులు, మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్ ప్రతిభారెడ్డి అన్నారు. హ్యూమన్ రైట్స్ సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. తొర్రూరు పట్టణంలోని గెస్ట్‌హౌస్‌లో ఆదివారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమానికి సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్‌రెడ్డి–ప్రతిభ దంపతులతో కలిసి ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులు మేఘన, కొమ్ము ప్రకాష్, హర్షిత రాథోడ్, నితిన్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జక్కా మహబూబ్‌రెడ్డి, డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులు తొర్రూరు డివిజన్‌తో పాటు మహబూబాబాద్ జిల్లాకు పేరు తీసుకురావడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు భవిష్యత్తులోనూ తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సీటు సాధించిన ఒక్కొక్క విద్యార్థికి రూ.5 వేల చొప్పున మొత్తం రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, వివిధ గ్రామాల సర్పంచులు ఇట్టే మాధవరెడ్డి, ఎర్ర వెంకటరెడ్డి, యనమల సావిత్రి–శ్రీనివాస్, ఇసంపెల్లి కవిత–బాలకృష్ణ, బానోత్ విద్యాసాగర్, శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యుడు గంధం లాలయ్య, పాలకుర్తి నియోజకవర్గ నాయకులు గిద్ద లక్ష్మణ్, వేన్నం సోమిరెడ్డి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, నకిరకంటి వెంకన్న, కిరణ్, తలారి అశోక్, మాజీ ఎంపీటీసీ ధర్మారావు, కిరణ్, మహేందర్‌రెడ్డి, దేవేందర్, వల్లంల వెంకటేశ్వర్లు, ఎర్రం రాజు యాదవ్, మహంకాళి సంపత్, మహంకాళి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా కొదుమూరి జోన్ సోషల్





నిత్యం నిఘా, : మోహన్రావు నిర్వహించిన జోన్ సోషల్ అంగరంగ వైభవంగా ఖమ్మం శ్రీ సీతారామ మందిరంలో ఘనంగా నిర్వహించారు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డివి 106 ఏ రీజియన్ 5 జోన్ 2 మోహన్ జయశ్రీల సేవా పుర స్కారాలు కార్యక్రమం నకు ఇంటర్నేషనల్ డైరెక్టర్ గుమ్మ డవల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా , జోన్ సోషల్ అబ్జర్వర్గా గోళ్ల రాధాకృష్ణమూర్తి పాల్గొనగానైది , ఈ జోన్ సోషల్ లో విసి మామిళ్ళగూడెం ఖమ్మం , విసి వనితామామిళ్లగూడెం ఖమ్మం , విసీ ఓల్డ్ క్లబ్ రోడ్డు ఖమ్మం క్లబ్బుల పిఎస్టిలో సభ్యులు పాల్గొన్నారు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ క్యాలెండర్ ఈవెంట్స్ సంవత్సరం కాలం పాటు సేవా కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమాలు మననం చేసుకొని , క్లబ్బుల పిఎస్టీలు సభ్యులు కోలాహలంగా నృత్యాలతో ఆటపాటలతో కేరింతలతో అట్టహాసంగా విన్నూంతగా , బ్యానర్ ప్రజెంటేషన్లు నిర్వహించి అహుతులను ఆకర్షించారు క్లబ్ అవార్డులు బెస్ట్ ప్రెసిడెంట్ బెస్ట్ సెక్రెటరీ బెస్ట్ ట్రెజరర్ ఉత్తమ క్లబ్బులను వారి సేవా కార్యక్రమాలతో గుర్తించి మెమెంటోలు అందజేయని అయినది ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొదుమూరి జగన్నాథం మా శెట్టి వరప్రసాద్ మంకాల మల్లేశం డిస్టిక్ ఇన్చార్జ్ ఎర్రం రామకృష్ణ జోన్ చైర్మన్ బీజాల విశ్వనాథం రీజియన్ సెక్రెటరీ బూర్ల పుల్లారావు తేలుకుంట్ల ఓంకార్ తేలుకుంట్ల ధనంజయ కందిబండ బిక్షమయ్య వెచ్చ రామకృష్ణ కూరా శ్రీనివాస్ కందిబండ వేణు రాయపూడి జయరామ్ ఎడమ కంటి రామారావు కురివెళ్ల గోపాలకృష్ణ రీజియన్ చైర్మన్ దాసా శ్రీనివాసరావు మారేమళ్ళ రామకృష్ణ కుమ్మర కుంట శ్రీనివాస్ భూపతి రావు క్లబ్బుల సభ్యులు బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని జోన్ సోషల్ విజయవంతం చేశారు

మియాపూర్ డివిజన్ లో ప్రసాద్స్ ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయం, అభినందనీయం..





నిత్యం నిఘా, ఖమ్మం, సెప్టెంబర్ 24 : మియాపూర్ డివిజన్ కేంద్రంగా గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక కార్యక్రమాలు చేపట్టిన ప్రసాద్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను అభినందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ , రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణ , మియాపూర్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్. ఆదివారం నాడు జనప్రియ వెస్ట్ సిటీ ఫంక్షన్ హాల్ లో 20వ ఉచిత మెగా హెల్త్ కార్యక్రమం ప్రసాద్స్ ఫౌండేషన్ ఏర్పాటు చేసినారు . ఈ ఉచిత క్యాంపు తో ఇప్పటివరకు ఇది 50వ సేవా కార్యక్రమం అని తెలిపారు.ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ,డైరెక్టర్ దోనేపూడి రమాదేవి ,డైరెక్టర్ అండ్ చీఫ్ కోఆర్డినేటర్ లీలా ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంపులో కార్డియాలజీ క్యాంపు ని రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణ ప్రారంభించారు . అలాగే జనరల్ విభాగంలో గైనకాలజీ, కన్ను, డెంటల్, ఆర్థో,క్యాన్సర్ వంటి విభాగాలను మియాపూర్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ప్రారంభించారు, వీరితో డివిజన్ సీనియర్ నాయకులు మాధవరం గోపాల్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జనప్రియ వెస్ట్ సిటీ కాలనీ అధ్యక్షులు సందీప్ రెడ్డి పూర్తి గా పర్యవేక్షించారు, ముఖ్యంగా సందీప్ రెడ్డి ని ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ సత్కరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ మేగా హెల్త్ క్యాంపులో అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు ఈసీజీ, 2 డి ఎకో, క్యాన్సర్ స్క్రీనింగ్, బిపి , రక్త పరీక్షలు, డెంటల్, ఐ,అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు . ప్రసాద్స్ ఫౌండేషన్, మెడికవర్ హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచితంగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణ మాట్లాడుతూ ఆరోగ్యమే శ్రీరామరక్ష ముందస్తుగా అన్ని ఆరోగ్య పరీక్షలు చేపించి హెల్త్ ఫర్ ఆల్ అనే నినాదంతో మియాపూర్ పరిసర ప్రాంతాల్లో చక్కటి సమాజ సేవ చేస్తున్న ప్రసాద్ ఫౌండేషన్ ఒక ఉదాహరణ అని వారి సేవలనుకొనియాడారు . ఈ సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ వారు చేస్తున్నటువంటి పలు సామాజిక కార్యక్రమాలు విద్యార్థులకు బుక్స్ , అనాథాశ్రమాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ పంపిణీ , కరోనా సమయం లో నిత్యావసర వస్తువులు, స్వైన్ ఫ్లూ మందులు, కరోనా వ్యాక్సిన్స్, స్కూల్లో ఉచిత ఎగ్జామ్ కిట్లు, మహిళా సాధికారత కోసం కుట్టు మిషన్ లు, వెట్ గ్రైండర్స్, తోపుడు బళ్లు, గొడుగులు, తోపుడు బళ్లకు సోలార్ లైట్స్, వంటి అనేక కార్యక్రమాలతో విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు ప్రసాద్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్ . కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు డి. వినోద్ చౌదరి ,ఎంఆర్కె చౌదరి , శ్రీ కాంత్, శ్రీను చౌదరి, బాలు, చిన్నా,పెద్దబాబు , భాష , రవి, తులసి, యశ్వంత్,సుబ్బారావు, పెద్ద సంఖ్య లొ మహిళలు , మరియు పురుషులు పాల్గొన్నారు. మొత్తం 206 మంది ఆరోగ్య పరీక్షలు చేయించు కున్నారు. ఈ ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, పరీక్షలు నిర్వహించిన హాస్పిటల్ వైద్యులు, సిబ్బందికి, అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇక్కడ ఉన్న అసోసియేషన్ సభ్యులకు మీకు ఎలాంటి అవసరం వచ్చినా మేము అందుబాటులో ఉంటామని, మీకు ఎప్పుడు సమయం కావాలన్నా మీ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు అని ఆయన తెలిపారు.

పిట్టలగూడెం గ్రామంలో వికసిత్
గ్రామపంచాయతీ ప్లాన్ గ్రామసభ నిర్వహణ



నిత్యం నిఘా, గుర్రంపోడు, సెప్టెంబర్ 27 : వి బి జి ఆర్ ఏ ఎం జి పథకంలో భాగంగా గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు వికసిత్ గ్రామపంచాయతీ మొదటి గ్రామసభను పిట్టలగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి అభివృద్ధికి అవసరమైన పలు కీలక అంశాలపై గ్రామస్తులతో విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు.గ్రామం సక్రమంగా అభివృద్ధి చెందాలంటే స్థానిక ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని గ్రామసభ అభిప్రాయపడింది.గ్రామంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సహజ వనరులు,మౌలిక సదుపాయాల స్థితిగతులు, ప్రస్తుతం ఎదురవుతున్న లోటుపాట్లు మరియు భవిష్యత్తు అవసరాలను సమగ్రంగా సేకరించాలని నిర్ణయించారు.గ్రామస్తుల సహకారంతో గుర్తించిన ప్రణాళికలు,ప్రతిపాదనలన్నింటినీ 'వికసిత్ గ్రామపంచాయతీ ప్లాన్ 'లో చేర్చి, గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేలా చర్యలు చేపడతామని సభలో ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ అంబేద్కర్, పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు,ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు మాజీ చైర్ పర్సన్ కీ.శే. రాగం సుజాత యాదవ్ కార్యక్రమం..





ప్రజా ప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిత్యం నిఘా, శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 27 నల్లగండ్ల లోని వర్టెక్స్ కింగ్ స్టన్ పార్క్ విల్లాస్ క్లబ్ హౌస్ లో కీ.శే. రాగం సుజాత యాదవ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన పెద్దలకు బియ్యం ఇవ్వడం, దేవాలయంలో గంట కట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, ప్రముఖ వ్యాపారవేత్తలు శేరిలింగంపల్లి మరియు తదితర ప్రాంతాల నుండి విచ్చేసిన సీనియర్ నాయకులు, పుర ప్రముఖులు, వేలాది మంది ప్రజలు హాజరయ్యారు.ముందుగా అందరూ కీ.శే. రాగం సుజాత యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం సభా అధ్యక్షులు మాట్లాడుతూ... రాగం వారి ఇంట తీరని విషాదం నెలకొందని, మే 9, 1996 నుండి 30 ఏళ్లకు పైగా రాగం నాగేందర్ యాదవ్ జీవితంలో, ప్రజా సేవలో తోడుగా నిలిచిన రాగం సుజాత యాదవ్ ఇక లేకపోవడం తీరని లోటన్నారు. కౌన్సిలర్ గా (2000–2005), రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు చైర్ పర్సన్ గా రెండు పర్యాయాలు సేవలందించి, మహిళల ఆర్థిక ఎదుగుదల కోసం కుట్టు శిక్షణ, కుట్టు మీషన్ల పంపిణీ, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన గొప్ప సేవామూర్తి అని కొనియాడారు. నువ్వు లేని లోటు మాటల్లో చెప్పలేను నీ జ్ఞాపకాలతోనే ఇక నా మిగిలిన ప్రయాణం.. మీ కోరిక మేరకు ఇక నా జీవితం ప్రజా సేవకే అంకితం.. అని రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని మన సంప్రదాయం ప్రకారం పెద్దలకు బియ్యం ఇవ్వడం, దేవాలయంలో గంట కట్టే కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. పెద్దల దీవెనలు ఆమె ఆత్మకు శాంతిని చేకూరుస్తాయని తెలిపారు.అనంతరం విచ్చేసిన వారందరూ భోజనం స్వీకరించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసి, తమ ఆత్మీయురాలికి నివాళులు అర్పించి, తమ కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో

ఉల్లాస్ - నవ భారత సాక్షరతా మూల్యాంకన పరీక్ష ను నిర్వహించిన మహిళా సమైక్య కంప్యూటర్ ఆపరేటర్ సంధ్యారాణి..



నిత్యం నిఘా, గుర్రంపోడు, సెప్టెంబర్ 27: గుర్రంపోడు మండల పరిధిలోని పిట్టల గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళా సమైక్య (వెలుగు) ఆధ్వర్యంలో ఆదివారం 'ఉల్లాస్ – నవ భారత సాక్షరతా మూల్యాంకన పరీక్ష'ను విజయవంతంగా నిర్వహించారు. మండల మహిళా సమైక్య కంప్యూటర్ ఆపరేటర్ పాలడుగు సంధ్యారాణి స్వయంగా హాజరై పరీక్షా నిర్వహణ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పిట్టలగూడెం గ్రామ సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుష్మాంజలి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, మూల్యాంకన పరీక్ష జరుగుతున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. దేశంలో నిరక్షరాస్యతను నిర్మూలించి, సాక్షరతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'ఉల్లాస్ – నవ భారత సాక్షరతా కార్యక్రమం' ఎంతో అభినందనీయమన్నారు. బడికి దూరమైన వారికి, చదువు రాని వయోజనులకు ప్రాథమిక అక్షరాస్యతతో పాటు సంఖ్యా శాస్త్రం (లెక్కలు), నిత్య జీవితంలో ఉపయోగపడే జీవన నైపుణ్యాలను అందించడం ఈ మూల్యాంకన పరీక్ష ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలు అక్షరాస్యత సాధించడమే కాకుండా, నూతన నైపుణ్యాలను పెంపొందించుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య ఆపరేటర్ పాలడుగు సంధ్యారాణి, గ్రామ సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి, కార్యదర్శి సుష్మాంజలి, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

స్వర్గీయ ఆచార్య



నిత్యం నిఘా, యాదగిరిగుట్ట : కొండ లక్ష్మణ్ బాపూజీ గారి 111వ జయంతి ని పురస్కరించుకుని యాదగిరిగుట్టలో అఖిల భారత పద్మశాలి అన్న సత్రం ఆధ్వర్యంలో శ్రీకర హాస్పటల్ ఫిర్జాదిగూడ డాక్టర్లచే ఉచితం మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 150 మందికి బిపి ,షుగరు ,ఈసిజీ పరీక్షలు చేసి అవసరమున్నవారికి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సత్ర కార్యనిర్వాక అధ్యక్షులు అధ్యక్షులు దికొండ జోగయ్యగారు మాట్లాడుతూ స్వర్గీయ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ తుదిశ్వాస వరకు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పని చేశారని వారి ఆశయాలను ఎంతో ఉత్తమమైనవి అని కొనియాడారు. సత్ర ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ బాపూజీ గారు స్వతంత్ర ఉద్యమంలో, 19 69తె లంగాణ ఉద్యమం, మలి ఉద్యమంలో కూడా పాల్గొన్నారు. దేశంలో సహకార సంఘాలకు రూపకల్పన లో ఆయన ప్రధానపాత్ర పోషించారు. ఈ మెగావైద్య శిబిరంలో పాల్గొన్న శ్రీకర హాస్పిటల్ డాక్టర్స్ డాక్టర్ మార్త బాలకృష్ణ ,డాక్టర్ వినోద్ ,డాక్టర్ నగేష్, డాక్టర్ రవితేజ గార్లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలి యజేస్తూ సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్రం ఉపాధ్యక్షులు చుంచు నాగభూషణం, కోశాధికారి బడుగు మల్లేష్, సహాయ కార్యదర్శి గుజ్జ బలరాం, కార్యవర్గ సభ్యులు కోడూరు నరసింహ రాజు, గంజి సూర్యనారాయణ , పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్ష లు ఎర్రగుంట్ల వెంకటేష్, స్థానిక సంఘ కార్యవర్గ సభ్యులు దీకొండ వెంకటేష్, మెరుగు మధు, ఎర్రగుంట్ల శేఖర్, ఏక్కల దేవి భాస్కర్, సత్ర ధర్మకర్తలు పులుగం చక్రపాణి, కైరం కొండ మధుసూదన్, అంకం నరసింహ, భోగ పురుషోత్తం, పులగం బిక్షపతి, పులుగం కైలాసం,గుజ్జ నిర్మల, మిర్యాల లక్షి , పెద్ద ఎత్తున స్థానికులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

గన్ పహాడ్ బస్తీలో గణేశ్ లడ్డూ వేలం
రెండు లక్షల డెబ్బై ఏడు వేలకు



నిత్యం నిఘా, రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 : గగన్ పహాడ్ బస్తీలోని శివ గణేశ్ మిత్రుల యువజన సంఘం ఆధ్వర్యంలో గణేశ్ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యుడు టి ప్రకాష్ గౌడ్ సమక్షంలో లడ్డూ వేలం పాట నిర్వహించారు. వేలం పాట ఆసక్తిగా కొనసాగింది. శాసనసభ్యుడు స్వయంగా వేలం పాట నిర్వహించి ఆకర్షించారు. ఈ వేలం పాటలో స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని రెండు లక్షల డెబ్బై ఏడు వేల ఏడు వందల ఎనభై ఒక రూపాయలకు పోటీ పడి టి సంపూర్ణబాయ్ దక్కించుకుంది. ఉత్కంఠగా సాగిన పోటీలో ఆమెతో మాజీ ప్రజా ప్రతినిధి కిష్టయ్య గౌడ్, శీలం జగన్ మోహన్ రెడ్డి, సూరెడ్డి సాయి రెడ్డి, సద్గుణచారి, నాగరాజులు పోటీ పడ్డారు. చివరికి బాయమ్మ సొంతం చేసుకుంది. వరుసగా ఆమె ఆరు సార్లు సొంతం చేసుకుంది. శాసనసభ్యుడు ప్రకాష్ గౌడ్ ఆమెను అభినందించి లడ్డూను అందజేశారు. ఈ సందర్భంగా టి సంపూర్ణబాయ్ మాట్లాడుతూ, దివ్య లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడం తన పూర్వ జన్మ సుకృతమని, స్వామి వారి కృపతో గగన్ పహాడ్ బస్తీ ప్రజలు ఆయు రారోగ్యాలతో, సుఖ సంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

హెచ్‌సీయూ ఎన్నికల్లో బీఎస్ఎఫ్ తరఫున స్నేహ వంకుడోతు జనరల్ సెక్రెటరీ పదవికి పోటీ.

నిత్యం నిఘా, శేరిలింగంపల్లి , సెప్టెంబర్ 27 : హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం ఎన్నికల్లో జనరల్ సెక్రెటరీ పదవికి బహుజన్ స్టూడెంట్స్ ఫ్రంట్ (బీఎ స్ఎఫ్) తరఫున స్నేహ వంకుడోతు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. బహుజన విద్యార్థుల స్వయంప్రతిపత్తి, సామాజిక న్యాయం, విద్యార్థుల హక్కులను కేంద్రంగా చేసుకుని ఈసారి బీఎస్ఎఫ్ స్వతంత్రంగా ఎన్నికల బరిలోకి దిగుతోంది. వరంగల్ జిల్లాలోని గిరిజన గ్రామానికి చెందిన స్నేహ జవహర్ నవోదయ విద్యాలయంలో విద్యాభ్యాసం అనంతరం ఢిల్లీ విశ్వవిద్యాల యంలో డిగ్రీ పూర్తి చేశారు. ప్రస్తుతం హెచస:ీయూలో సామాజిక శాస్త్రంలో మాస్టర్స్ చేస్తున్నారు. రిజర్వేషన్ల ద్వారా తనలాంటి ఆదివాసీ, బహుజన విద్యార్థులకు ఉన్నత విద్యలో అవకాశాలు లభించాయని, ఆ హక్కుల పరిరక్షణ కోసం విద్యార్థి సంఘం వేదికగా పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు. బుద్ధుడు, ఫూలే, సావిత్రిబాయి ఫూలే, అంబేద్కర్, రమాబాయి, పెరియార్, కాన్షీరాం వంటి మహనీయుల సమానత్వం, విద్య, స్వాభిమానం, సామాజిక న్యాయం కోసం సాగిన పోరాటాల స్ఫూర్తిని విద్యార్థి రాజకీయాల్లో ముందుకు తీసుకెళ్లడం బీఎస్ఎఫ్ తన రాజకీయ లక్ష్యంగా పేర్కొంది. బహుజన భావజాలాన్ని క్యాంపస్‌లో విస్తృతంగా చర్చకు తీసుకురావడంతో పాటు విద్యార్థుల వాస్తవ సమస్యలపై కార్యాచరణకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపింది. ఫెలోషిప్‌లు, స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందేలా కృషి చేయడం, మెస్, క్యాంటీన్ ధరలు అందుబా టులో ఉండేలా యాజమాన్యంపై ఒత్తిడి తీసు కురావడం, మహిళలు, దివ్యాంగులు సహా అందరికీ సురక్షితమైన సమ్మిళిత క్యాంపస్ కోసం పనిచేయడం తమ ప్రధాన అంశాలని బీఎస్ఎఫ్ తెలిపింది. విద్యార్థులకు జవాబు దారీతనంతో పనిచేసేలా బహిరంగ సమావే శాలు నిర్వహించి సమస్యలను నేరుగా పరిష్కార ప్రక్రియలోకి తీసుకెళ్లాలని పేర్కొంది. సెప్టెంబరు 28న జరిగే ఎన్నికల్లో స్నేహ వంకుడోతు బీఎస్ఎఫ్ తరఫున జనరల్ సెక్రెటరీ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ



చేస్తున్నారు. బహుజన విద్యార్థుల స్వయంప్ర తిపత్తి, సామాజిక న్యాయం, విద్యార్థుల హక్కులపై బీఎస్ఎఫ్ తన ఎన్నికల వైఖరిని విద్యార్థుల ముందుంచింది.

ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం, లడ్డూ వేలం

- **రూ.38,001కు తొలి లడ్డూను సొంతం చేసుకున్న చింతకింది శేఖర్**
- **రూ.31,001కు రెండో లడ్డూను దక్కించుకున్న కొండే గణేష్**
- **రూ.21,501కు వినాయకుడి కలశం కైవసం చేసుకున్న గొడుగు ఆంజనేయులు...**
- **గణపతి మొదటి శాలువాను రూ.11,127కు మంగ శంకర్ (ఏ ఎస్ ఎస్ జి) కైవసం చేసుకోగా రెండవ శాలువాను రూ.5,501కు కానుగు అనంతయ్య చేజిక్కించుకున్నారు...**



నిత్యం నిఘా, షాద్‌నగర్, సెప్టెంబర్ 27 : ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని వినాయక మండపంలో 12 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిం చడంతో పాటు స్వామివారి లడ్డూలు, శాలు వాలకు వేలం పాట నిర్వహించారు. వేలం పాటకు భక్తుల నుంచి విశేష స్పందన లభించింది.వేలం పాటలో మొదటి లడ్డూను రూ.38,001కు చింతకింది శేఖర్, రెండో లడ్డూను రూ.31,001కు కొండే గణేష్ సొంతం చేసుకున్నారు. అలాగే వినాయకుడి కలశాన్ని రూ.21,501కు గొడుగు ఆంజనే యులు దక్కించుకున్నారు.ఇక గణపతి మొదటి శాలువాను సాయిబాబా కాలనీ గౌరవ అధ్యక్షుడు మంగ శంకర్ (ఏ ఎస్ ఎస్



జి) రూ.11,127కు కైవసం చేసుకోగా.. రెండో శాలువాను రూ.5,501కు కానుగు అనంతయ్య కైవసం చేసుకున్నారు.ఈ కార్య క్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దలు,i బంధుమిత్రులు చెట్ల సత్తయ్య, మంగ వెంకటేష్, అందె పైలయ్య, కానుగు అనంతయ్య, నలమోని బిక్షపతి, మంగ శేఖర్, గోనెల అంజయ్య, భూషం శీను తదితరులతో పాటు షాద్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్, 14వ వార్డు కౌన్సిలర్ అందె మోహన్ పాల్గొన్నారు.ముదిరాజ్ సంఘం సభ్యులు వేలం ప్రక్రియను విజయవంతంగా నిర్వహిం చారు. లడ్డూలు, శాలువాలు, కలశాన్ని కైవసం చేసుకున్న భక్తుల కుటుంబాలకు గణ నాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షిస్తూ విజేతలను అభి నందించారు.

భవన రుషి కాలనీలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా

నిత్యం నిఘా, రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 : మైలార్ దేవ్ పల్లి విభాగ పరిధిలోని భవన రుషి కాలనీ శ్రీ మార్కండేయ పద్మశాలి సంస్థ భవనంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి కుల బంధువులు నివాళులు అర్పించిన తరువాత తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు ఏర్వ సత్యనారాయణ, తెలంగాణ పద్మశాలి సంఘం కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కుల కోసం, పేద, బలహీన వర్గాల అభివృద్ధి కోసం జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని, సమాజంలో సమానత్వం, స్వాభిమానం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని, ఆయన ఆశయాలు, ఆదర్శాలు మనందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన ఆశయాల సాధనకు మనమందరం కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం నాయకులు రాపోలు సత్తయ్య, దొంత రాజు, బండారి యాదగిరి, బిర్రు రాధాకృష్ణ, మునిగపాటి విష్ణు, కొంపల్లి



జగదీష్, సామల యాదయ్య, రెబ్బ ప్రవీణ్ కుమార్, సోముల శేఖర్, కోట శ్యామ్ కుమార్, ఏర్వ కుమారస్వామి, విడెం రమేష్, శిరందాస్ నరేందర్, శిరందాస్ ప్రభాకర్, మల్లేష్, పులి లక్ష్మణ్ ప్రసాద్, చేనేత కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Bura Nagesh Goud, on behalf of Amulya Publications & Printers Graphics, Editor - Bura Nagesh Goud, is responsible for news selection under PRB act prgi.gov.in RNI. TGTEL/25/A1665, # 5-11-1014/A, Naim Nagar, Hanamkonda, Warangal, Telangana, India - 506009, Cell : 9441974025, 9440170543 Email:nityamnigha.acs@gmail.com